ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి చేపట్టిన అనేక ప్రాజెక్టులు త్వరలో అక్కడి ప్రజల జీవితలని మారుస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రధానమంత్రి ఈ సాయంత్రం నుంచి ఉత్తరప్రదేశ్ లో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు.
2. పరిశుభ్ర ఇంధనం కోసం మన దేశం క్రిటికల్ మినరల్స్ సమీకరణకు అనేక చర్యలు తీసుకుంటోందని గనుల మంత్రిత్వ శాఖ తెలియచేసింది.
3. ఉగ్రవాదానికి కేంద్రాలు ఎక్కడున్నా వాటిని ధ్వంసం చేయగలమని ఆపరేషన్ సిందూర్ ద్వారా రుజువు చేశామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు జరిగే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు న్యూ చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్‌లో తలపడనున్నాయి.

**REV PM-SIKKIM VISIT**:

సిక్కింలో కనెక్టివిటీ మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. గ్యాంగ్‌టక్ లోని పాల్జోర్ స్టేడియంలో జరిగిన సిక్కిం రాష్ట్ర అవతరణ 50 ఏళ్ల వేడుకల ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, సిక్కింను తూర్పు ప్రాంత స్వర్గధామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని అపారమైన పర్యాటక సామర్థ్యాన్ని ప్రధాని నొక్కిచెప్పారు అక్కడి ప్రజల ప్రయోజనం కోసం ఈ అవకాశాలను పూర్తిగా అభివృద్ధి చేయడానికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సేంద్రియ ప్రకృతి వ్యవసాయంలో సిక్కిం సాధించిన విజయం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా పేదలకు, 70 ఏళ్లు పైబడిన పౌరులకు

ఉచిత ఆయుష్మాన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలుపుతూ, సరసమైన ధరకే వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ నిబద్ధతను మోదీ చెప్పారు.

**BYTE MODI**

సిక్కిం యువతను ప్రశంసిస్తూ.. ఫుట్‌బాల్, బాక్సింగ్, ఆర్చరీ వంటి క్రీడల్లో వారు పెద్ద వేదికలపై తమ ప్రతిభను చాటుకున్నారని ఆయన అన్నారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ వంటి కార్యక్రమాలు యువత తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవకాశాలను కల్పిస్తున్నాయని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న పౌరులు సిక్కింను సందర్శించాలని కోరుతూ, 'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తిని బలోపేతం చేస్తూ స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని ఉద్బోధించారు. ఈశాన్య రాష్ట్రాలను దేశానికి "అష్టలక్ష్మి"గా అభివర్ణించిన మోదీ, ప్రస్తుతం కొనసాగుతున్న  రాబోయే ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రజల జీవితాలను గణనీయంగా మారుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆయన 4,000 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోని ఆరు క్రికెట్ అకాడమీలకు ప్రారంభోత్సవాలు  శంకుస్థాపనలు చేశారు. 1,500 మందికి పైగా కళాకారులతో కూడిన "1000 స్టెప్స్ ఆఫ్ యూనిటీ" అనే సాంస్కృతిక ప్రదర్శన దేశంలోని గొప్ప కళా సంస్కృతులను ప్రతిబింబించింది. ఈ ప్రదర్శన 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిక్కిం గవర్నర్ ఓం ప్రకాష్ మాథుర్, ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ గోలే, సిక్కిం మంత్రులు, ఎంపీలు పాల్గొన్నారు.

NSD

**REV. PM - VARANASI VISIT**:

అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఉత్తరప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ సాయంత్రం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసికి చేరుకోనున్న మోదీ, అక్కడ నిర్వహించే 'మహిళా సమ్మేళనం'లో పాల్గొంటారు. ఈ సందర్భంగా దాదాపు **6,350 కోట్ల రూపాయల** విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన ప్రారంభోత్సవాలు,  శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ మహిళా సమ్మేళనానికి ఈ ప్రాంతం నలుమూలల నుండి పెద్ద

సంఖ్యలో మహిళలు హాజరవుతారని ఆకాశవాణి విలేఖరి ప్రతినిధి తెలియజేస్తున్నారు. సుమారు 40 వేల మందికి పైగా మహిళలు పాల్గొనే ఈ సమ్మేళనంలో ప్రధానమంత్రి కార్యక్రమ భద్రతా బాధ్యతలను కూడా మహిళా భద్రతా సిబ్బందే పర్యవేక్షించడం విశేషం. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి తన నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. **జల్ జీవన్ మిషన్** కింద 30 గ్రామీణ తాగునీటి పథకాలు, చంద్రావతి ఘాట్ పునరాభివృద్ధి, సారనాథ్ సమీపంలోని సారంగ్‌నాథ్ ఆలయ పర్యాటక అభివృద్ధి, నగ్వాలోని సంత్ రవిదాస్ పార్క్ సౌందర్యీకరణ పునరుద్ధరణ పనులు, యూపీ కాలేజీలో **సింథటిక్ హాకీ టర్ఫ్** ప్రారంభోత్సవం, సాంప్రదాయ వైద్యం ఆధునిక ఆరోగ్య సంరక్షణను అనుసంధానిస్తూ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ టిబెటన్ స్టడీస్‌లో **సోవా రిగ్పా భవన్ ఆసుపత్రి** ప్రారంభోత్సవం వీటిలో ఉన్నాయి. అసి ఘాట్, దశాశ్వమేధ ఘాట్   నమో ఘాట్ వంటి కీలక ఘాట్‌లలో పర్యాటక సౌకర్యాల అభివృద్ధితో సహా **5,300 కోట్ల రూపాయల** విలువైన 112 ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ సాయంత్రం ప్రధానమంత్రి మోదీ ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలను కలుపుతూ రెండు కొత్త **అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్** రైళ్లను ప్రారంభిస్తారు. రేపు ఉదయం ప్రధానమంత్రి వారణాసిలోని **శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో** దర్శనం, పూజలు నిర్వహిస్తారు. పర్యటనలో రెండో రోజైన రేపు ఆయన హార్దోయ్ వెళ్ళి **గంగా ఎక్స్‌ప్రెస్‌వేను** ప్రారంభిస్తారు. దాదాపు 36 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ 6-లేన్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ కారిడార్ మొత్తం 594 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంటుంది.

NSD

**GOYAL - CRITICAL MINERALS**

పరిశుభ్రమైన ఇంధనం, అధునాతన సాంకేతికతలు  ఆర్థిక స్థితిస్థాపకతకు కీలకమైన ఖనిజాల భద్రతను నిర్ధారించడానికి భారత్ తన ప్రయత్నాలను వేగవంతం చేస్తోందని గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి పీయూష్ గోయల్ ఈరోజు తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'సుస్థిర భవిష్యత్తు కోసం కీలక ఖనిజాల విలువ గొలుసు అభివృద్ధి' శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సమగ్రమైన విలువ గొలుసులను నిర్మించాల్సిన అవసరాన్ని  గనుల వ్యర్థాల వంటి ద్వితీయ వనరులను వినియోగించుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.

అన్వేషణ, వేలం, ప్రాసెసింగ్  రీసైక్లింగ్ వంటి విభాగాలలో సంస్కరణల ద్వారా దీర్ఘకాలిక సరఫరాను నిర్ధారించడమే జాతీయ కీలక ఖనిజాల మిషన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో వందలాది అన్వేషణ ప్రాజెక్టులు చేపట్టామని, ఖనిజ బ్లాకుల వేలం గణనీయంగా పెరిగిందని ఆయన గుర్తుచేశారు. దేశీయ ప్రాసెసింగ్ సామర్థ్యం యొక్క అవసరాన్ని నొక్కి చెబుతూ, సరైన విలువ గొలుసులు లేకుంటే సేకరించిన ఖనిజాలను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోలేమని ఆయన అన్నారు.

NSD

**LADAKH - NEW DISTRICTS**:

లడఖ్ కేంద్రపాలిత ప్రాంతంలో ఐదు కొత్త జిల్లాల ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమోదం తెలిపారు. దీనితో లడఖ్‌లోని మొత్తం జిల్లాల సంఖ్య ఏడుకు చేరుకుంది. కొత్తగా **నుబ్రా, షామ్, చాంగ్‌తంగ్, జాన్స్కర్, ద్రాస్ జిల్లాలుగా ఏర్పడ్డాయి.** అంతకుముందు, లడఖ్‌లో లేహ్  కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉండేవి. ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమైన పరిణామంగా అభివర్ణించిన లెఫ్టినెంట్ గవర్నర్, ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక డిమాండ్లను ఆకాంక్షలను ఈ నిర్ణయం నెరవేరుస్తుందని పేర్కొన్నారు.

NSD

**RAJNATH- SCO MEETING**:

నేడు ప్రపంచ దృక్పథం విచ్ఛిన్నమై, దేశాలు తమ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ అంతర్ముఖంగా మారుతున్న తరుణంలో, షాంఘై సహకార సంస్థ ప్రాముఖ్యత ఎంతో ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు నొక్కిచెప్పారు. కిర్గిజిస్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన SCO రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతలకు ఎస్సీఓ నిలయమని పేర్కొన్నారు. మన ప్రాంతం పురాతన వాణిజ్య మార్గాల వ్యాపార స్ఫూర్తిని, మన ప్రజల శౌర్య పరాక్రమాలను చాటిచెబుతోందని మంత్రి అన్నారు. వివిధ నాగరికతలు సంగమించే, విభిన్న వర్గాలు పరస్పరం సంభాషించుకునే వాణిజ్యంతో పాటు అంతర్-సాంస్కృతిక మార్పిడి మిళితమై ఉండే ఒక ప్రత్యేకమైన జీవన విధానాన్ని భారత్ పంచుకుంటోందని ఆయన పేర్కొన్నారు. పహల్గామ్‌లో జరిగిన హేయమైన ఉగ్రవాద దాడి

బాధితులను గుర్తుచేసుకుంటూ, ఉగ్రవాద కేంద్రాలకు తగిన శిక్ష తప్పదని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ తన దృఢ నిశ్చయాన్ని చాటిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

**BYTE- RAJANTH SINGH**

NSD

**IMD**:

రాబోయే వేసవి నెలల్లో తీవ్రమైన ఎండలు వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున, ముందస్తు సన్నద్ధతను బలోపేతం చేయాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలను కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ వరకు తూర్పు, మధ్య, వాయువ్య భారత్‌తో పాటు ఆగ్నేయ ద్వీపకల్పంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, అన్ని ఆరోగ్య కేంద్రాలలో వడదెబ్బ నిర్వహణ కోసం ప్రత్యేక విభాగాలను అందుబాటులోకి తీసుకురావాలని, అంబులెన్స్ సేవలను సిద్ధం చేయాలని ముందస్తు హెచ్చరికలను ప్రజలకు చేరవేయాలని మంత్రిత్వ శాఖ రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది.

NSD

**WORLD DAY FOR SAFETY AND HEALTH AT WORK**:

ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు **'పని ప్రదేశాలలో భద్రత ఆరోగ్య ప్రపంచ దినోత్సవం'** జరుపుకుంటున్నారు. పని ప్రదేశాలలో జరిగే ప్రమాదాలు, వ్యాధులను నివారించడం, అవగాహన కల్పించడం సానుకూల భద్రతా సంస్కృతిని పెంపొందించడంపై ఈ రోజు ప్రధానంగా దృష్టి సారిస్తుంది. పనిలో ప్రమాదాలు, అనారోగ్యాల నివారణను నొక్కి చెప్పడానికి అంతర్జాతీయ కార్మిక సంస్థ 2003వ సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది.

NSD

**PL CRICKET**:

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఏకపక్ష పోరులో రాయల్

ఛాలెంజర్స్ బెంగళూరు 9 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. ఈరోజు జరిగే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. న్యూ చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్‌లో ఈ సాయంత్రం గం. 7:30లకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

NSD

**BHUVNESH :: KAMINI DP-I 28.04.2026**

**REV PM-SIKKIM VISIT**

Prime Minister Narendra Modi stated that the government has placed the highest priority on improving connectivity and infrastructure in Sikkim. Addressing the closing ceremony of the state's 50th Year of Statehood celebrations at Paljor Stadium in Gangtok, he described Sikkim as the heaven of the East. The Prime Minister highlighted the state's immense tourism potential and reaffirmed the Centre's commitment to fully developing these opportunities for the benefit of its people. He also noted that Sikkim's success in organic and natural farming has become a model for the entire country. Mr. Modi emphasized the government's dedication to providing affordable healthcare, mentioning that free Ayushman cards are being distributed to the poor and to citizens aged 70 and above under the Ayushman Bharat initiative. Praising the youth of Sikkim, he said they have demonstrated their talent on larger platforms in sports such as football, boxing, and archery. He added that initiatives like Khelo India and Fit India Movement are providing opportunities for young people to develop their abilities. Encouraging citizens across the country to visit Sikkim, the Prime Minister urged them to purchase local products, reinforcing the spirit of the Vocal for Local initiative. He also commended the people of Sikkim for maintaining exceptional cleanliness. Referring to the Northeast as the "Ashtalakshmi" of the nation, Mr. Modi said that ongoing and upcoming projects would significantly transform the lives of people in the region. During the event, he inaugurated and laid the foundation stones for multiple development projects worth 4,000 crore rupees, along with six cricket academies across the Northeast. A vibrant cultural performance titled "1000 Steps of Unity," featuring over 1,500 artists, showcased the rich art and culture of the country. The Prime Minister praised the performance as a true reflection of the spirit of Ek Bharat, Shreshtha Bharat.

Governor of Sikkim Om Prakash Mathur, Chief Minister Prem Singh Tamang Golay, ministers of Sikkim, MPs have also attended the event. Chief Minister Prem Singh Tamang expressed gratitude to the Prime Minister for

the development initiatives in the state and reaffirmed Sikkim's commitment to contributing to the vision of a Viksit Bharat. Earlier in the day, the Prime Minister played football with local youth and visited the Orchidarium at Ridge Park in Gangtok.

**<><><> MANAS/ GANGTOK/MAIL/1152 HRS**

**SHUKLA MP-I 28.04.2026**

**REV. PM - VARANASI VISIT**

Prime Minister Narendra Modi will be on a two-day visit to Uttar Pradesh beginning today. Mr Modi will reach his parliamentary constituency Varanasi this evening and participate in Mahila Sammelan, where he will inaugurate and lay the foundation stone of various development projects worth around 6,350 crore rupees. He will also address the gathering on the occasion. Our correspondent reports that Mahima Sammelan will witness the presence of women in large numbers from across the region.

**(V/C- SUSHIL)**

***More than 40 thousand women are expected to take part in the sammelan and the security of the PM's function will also be managed by women security personal. On this occasion Prime Minister will launch many development programs related to his constituency which includes 30 rural drinking water schemes under the Jal Jeevan Mission, the redevelopment of Chandrawati Ghat, tourism development of Sarangnath Temple near Sarnath, and beautification and renovation works of Sant Ravidas Park, Nagwa. To promote sports activities in the region PM will also inaugurate a synthetic hockey turf at UP College. Prime Minister will inaugurate the Sowa Rigpa Bhawan and Hospital at the Central University of Tibetan Studies, reflecting a commitment to integrating traditional medicine with modern healthcare systems. Prime Minister will lay the foundation stone of over 112 projects worth around rupees 5,300 crore which include development of tourism facilities at key ghats including Assi Ghat, Dashashwamedh Ghat, and Namo Ghat. Prime Minister will transfer over rupees 105 crore as bonus to milk suppliers of Uttar Pradesh associated with Banas Dairy and flagg off two new trains also. Tomorrow morning, Prime Minister will perform darshan and pooja at Shri Kashi Vishawanath temple in Varanasi. Thereafter, Prime Minister will travel to Hardoi and inaugurate Ganga Expressway. SUSHIL CHANDRA TIWARI, AAKASHWANI NEWS,***

***VARANASI.***

Prime Minister Modi will flag off two new Amrit Bharat Express trains linking Uttar Pradesh, Madhya Pradesh and Maharashtra this evening. Mr Modi will also lay the foundation stone of the Varanasi -Pandit Deen Dayal Upadhyaya Junction third and fourth railway line project, including the construction of a rail-cum-road bridge over the Ganga River. A report:

**( V/C-- ANAND KUMAR IN GNR MAIL)**

***The Amrit Bharat Express trains which are being launched will connect Banaras- Hadapsar in Pune and Ayodhya- Lokmanya Tilak Terminus in Mumbai.These trains will provide affordable and modern travel options and enhance connectivity between Uttar Pradesh, Madhya Pradesh, and Maharashtra. The Banaras-Pune service will facilitate easier access to Kashi Vishwanath Dham, while the Ayodhya-Mumbai service will improve connectivity to the Shri Ram Mandir Teerth Kshetra, strengthening links between key religious destinations.With the launch of these two new services, the total number of operational Amrit Bharat Express trains will rise to 66.***

***While the project related to the laying of third and fourth railway line will improve access to Kashi Vishwanath Dham, National Highway-19 and strengthen rail connectivity with eastern Uttar Pradesh and Bihar. Anand Kumar for Akashvani News, Varanasi.***

Tomorrow, Mr Modi will perform darshan and pooja at Shri Kashi Vishawanath temple in Varanasi.

During the second leg of the visit, the Prime Minister will travel to Hardoi on the same day and will inaugurate the Ganga Expressway. It is a 594-kilometre-long, 6-lane access-controlled greenfield high-speed corridor built at a total cost of over thirty six thousand crore rupees.

**SUSHIL CHANDRA TIWARI/VARANASI/MAIL/CB/ANAND KUMAR/MAIL/0607**

**BHUVNESH DP-I 28.04.2026**

**GOYAL - CRITICAL MINERALS**

Secretary, Ministry of Mines, Piyush Goyal today said that India is stepping up efforts to secure critical minerals vital for clean energy, advanced technologies and economic resilience. Addressing the summit on 'Developing the Critical Minerals Value Chain for a Sustainable Future' in New Delhi, he underscored the need to build end-to-end value chains and tap secondary

resources such as mine waste and tailings. He said the National Critical Minerals Mission aims to ensure long-term supply through reforms spanning exploration, auctions, processing and recycling. He noted that hundreds of exploration projects have been undertaken and mineral block auctions have surged in recent years. Emphasizing the need for domestic processing capacity, he said that without value chains, even sourced minerals cannot be fully utilized. Mr Goyal added that India is on a transformative journey to create resilient and sustainable supply chains for the future.

**BHUVNESH DP-1 28.04.2026**

**RAJNATH- SCO MEETING (EARLY)**

Defence Minister Rajnath Singh today highlighted the importance of Shanghai Cooperation Organisation (SCO) in today's world where worldview appears fractured and countries are becoming increasingly inward-looking. Speaking at the SCO Defence Ministers' Meeting in Bishkek in Kyrgyzstan, the Defence Minister said that the SCO is the home to some of the world's most ancient civilisations. The Minister said that our region radiates the entrepreneurial spirit of ancient trade routes and the bravery and courage of our people. He stated that India shares a unique ethos where civilisations criss-cross, communities interact and commerce intertwines with inter-cultural exchanges. Remembering the victims of the heinous terrorist attack in Pahalgam, Mr Singh said that during Operation Sindoor, India demonstrated its firm resolve that terrorism epicentres are no longer immune to justifiable punishment. He highlighted that last year the Tianjin Declaration brought out our firm and collective stance against terrorism.

**Byte- Rajanth Singh**

**<><>AMAN/1156 HRS**

**HUVNESH DP-II 28.04.2026**

**DAY IPL**

In IPL Cricket, Punjab Kings will face Rajasthan Royals at Mullanpur in New Chandigarh this evening. The match will start at 7:30 PM. Yesterday, Royal Challengers Bengaluru defeated Delhi Capitals by 9 wickets in a one-sided encounter at Arun Jaitley Stadium in Delhi. After being invited to bat first, Delhi Capitals were bundled out for just 75 runs in 16.3 overs. For RCB, Josh Hazlewood bagged highest 4 wickets, while Bhuvneshwar Kumar also picked up 3 wickets. In the second innings, RCB achieved the target in the seventh over with 9 wickets in hand. Partnership between local boy Virat Kohli and Devdutt Padikkal made it easier for the Men in Red to chase the target. Josh

Hazlewood was adjudged Player of the Match for his wicket taking spell.

**<><>SHAILESH/NET/1045 HRS**